జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 13-6-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 367 పేజీలు: 4 వెల : రూ.7



# ప్రైవేట్ వ్యక్తుల.. రెవెన్యూ సామ్రాజ్యం

*** కొత్తూరు గత తహసీల్దార్ నిర్లక్ష్యంతో ఎంతోమందికి నష్టం? * పౌర సేవలకు గ్రహణం * 105 మీసేవ ఫైళ్ల ఆలస్యం * అందని పాస్‌బుక్‌లతో రైతుల్లో ఆందోళన**

**కొత్తూరు/శ్రీకాకుళం, జూన్ 12 (వార్త):** ప్రజా సేవకు పట్టుకొమ్మలుగా ఉండాల్సిన ప్రభుత్వ కార్యాలయాలే అవినీతి, నిర్లక్ష్యానికి చిరునామాగా మారితే ఎలా? శ్రీకాకుళం జిల్లా కొత్తూరు తహసీల్దార్ కార్యాలయంలో వెలుగుచూసిన అక్రమాలు, సేవల్లో అసాధారణ జాప్యం.. కూటమి ప్రభుత్వంపై మచ్చ పడే అవకాశం ఉంది. సరిగ్గా ఐదేళ్ల క్రితం 2020లో ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) జరిపిన ఆకస్మిక తనిఖీల్లో వెల్లడైన వివరాలు వ్యవస్థలో పాతుకుపోయిన కుళ్లుకు నిదర్శనం. ఈ దారుణాల నేపథ్యంలో గతంలో కొత్తూరు తహసీల్దార్‌గా పనిచేసిన పి.బాలపై రాష్ట్ర ప్రభుత్వం డిపార్ట్‌మెంటల్ విచారణకు ఆదేశిస్తూ జీవో నెంబర్. 544, తేదీ: 09-06-2025 ఉత్తర్వులను జారీ చేసింది. ప్రస్తుతం ఆమె పార్వతీపురం మన్యం జిల్లా గురుగుబిల్లి తహశీల్దార్‌గా పని చేస్తున్నట్లు సమాచారం. 2020 జనవరి 24న శ్రీకాకుళం ఏసీబీ శాఖ కొత్తూరు తహసీల్దార్ కార్యాలయంపై మెరుపు దాడి నిర్వహించగా, కళ్లు చెదిరే వాస్తవాలు వెలుగుచూశాయి. అప్పటి తహసీల్దార్ పాము బాల కొద్ది నెలలే విధులు నిర్వహించారు. ఆమె పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించాయి. పౌరులు తమ పనుల నిమిత్తం సమర్పించిన వేలాది మీసేవ దరఖాస్తులు నిర్లక్ష్యానికి గురైనట్లు ఏసీబీ నివేదిక స్పష్టం చేసింది. ఈ ఆకస్మిక తనిఖీ అనంతరం, ఈ కేసును రెగ్యులర్ కేసుగా మార్చారు. మొత్తం 12,478 మీసేవ దరఖాస్తులలో, కేవలం 9,133 దరఖాస్తులకు మాత్రమే ఆమోదం లభించింది. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఏకంగా 2,964 దరఖాస్తులు దారితప్పి, సరైన కారణాలు లేకుండానే రద్దు చేయబడ్డాయి. 105 మీసేవ దరఖాస్తులు సర్వీస్ స్థాయి ఒప్పందం (ఎస్ ఎల్ ఎ) గడువు దాటినప్పటికీ పెండింగ్‌లో ఉంచబడ్డాయి. ఇది పౌర సేవలకు ప్రభుత్వ అధికారులు కట్టుబడి ఉండాల్సిన ప్రామాణికాలను పూర్తిగా ఉల్లంఘించడమే.

## కారణం చెప్పని తిరస్కరణలు ఎన్నెన్నో..

'మీసేవ' వ్యవస్థపైనే దాడి జరిగినట్లు స్పష్టమైంది. నివగాం రెవెన్యూ క్లస్టర్‌కు చెందిన 20 మీసేవ దరఖాస్తులు ఏకంగా అల్యూమినియం బాక్సులో పడి ఉండటం, వాటిలో 17 దరఖాస్తులను ఎటువంటి సరైన కారణం చూపకుండా తిరస్కరించడం అధికారుల నిర్లక్ష్యాన్ని, జవాబుదారీతనం లేమిని స్పష్టం చేస్తోంది. ఈ దరఖాస్తులలో చాలావరకు 30 రోజుల ఎస్ఎల్ఎ గడువు దాటిన తర్వాత కూడా పరిష్కరించబడలేదు. ఉదాహరణకు ఎన్ఎంయు 011903236665 దరఖాస్తు 55 రోజులు, ఆర్ ఎం యు 011902663557 దరఖాస్తు 76 రోజులు తీసుకుంది. "ప్రజలు ఎంతో నమ్మకంతో దరఖాస్తులు చేస్తుంటే, అవి అలుపెరుగని నిర్లక్ష్యానికి బలవుతున్నాయి. ఇది మీసేవ కేంద్రాల ఉద్దేశ్యాన్ని అపహాస్యం చేయడమే" అని మీసేవ ఆపరేటర్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. డీఎస్పీ, ఏసీబీ ఈ తిరస్కరణలకు కారణాలు అడిగినా, తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ సరైన సమాధానం ఇవ్వలేదని నివేదిక పేర్కొంది.

## ప్రైవేటు వ్యక్తుల పెత్తనమే కారణమా..

ప్రభుత్వ కార్యాలయాల్లో అనధికార వ్యక్తులు విధులు నిర్వర్తించడం అనేది కేవలం నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదు, ఇది ప్రభుత్వ సమాచారం. ప్రజల వ్యక్తిగత వివరాల భద్రతకు తీవ్ర ముప్పు. కొత్తూరు తహసీల్దార్ కార్యాలయంలో కె.శ్రీనివాసరావు, ముదిలా మాహేశ్వరరావు అనే ఇద్దరు ప్రైవేటు వ్యక్తులు అధికారికంగా నియమించబడకపోయినా విధులు నిర్వర్తించడం విస్మయానికి గురిచేసింది. వీరిలో కె. శ్రీనివాసరావును సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ బి.సురేష్, ముదిలా మాహేశ్వరరావును డిప్యూటీ సర్వేయర్ ఎం.శంకరరావు తమ వ్యక్తిగత పనులకు సహాయం చేయడానికి నియమించినట్లు వాంగ్మూలాలు స్పష్టం చేశాయి. వీరికి నెలకు రూ.4,000 చొప్పున చెల్లించినట్లు తేలింది. జిల్లా కలెక్టర్, శ్రీకాకుళం ఇచ్చిన సమాచారం ప్రకారం (ఆర్ సి నెంబర్. 418/2020, ఎ.2. తేదీ 17/02/2020), ప్రైవేటు వ్యక్తులను నియమించడానికి ఎటువంటి అనుమతి ఇవ్వబడలేదు. ఇది ప్రభుత్వ నియమాలకు విరుద్ధం కావడమే కాకుండా, ప్రజల వ్యక్తిగత వివరాలు, ముఖ్యంగా భూమి సంబంధిత రికార్డులు ఎంత సురక్షితంగా ఉన్నాయనే తీవ్రమైన ప్రశ్నను లేవనెత్తుతోంది.

## పాస్‌బుక్స్ మాయంపై రైతుల ఆవేదన

గత తహసీల్దార్ పాము బాల పర్యవేక్షణ లోపంతో, 75 ఈ-పట్టాదార్ పాస్‌బుక్స్ జూనియర్ అసిస్టెంట్ పి.లక్ష్మణ కుమార్ వద్ద, మరో 30 ఈ-పట్టాదార్ పాస్‌బుక్స్ వీఆర్ఓ వి.రవి కుమార్ (వసప) వద్ద పంపిణీ కాకుండా నిలిచిపోయాయి. మొత్తం 105 పాస్‌బుక్స్ లబ్ధిదారులకు చేరకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట. తహసీల్దార్‌గా కార్యాలయం మొత్తం పర్యవేక్షించాల్సిన బాధ్యత ఆమెదేనని డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి బి.నాగరాజు నిర్ధారించారు. ఈ పాస్‌బుక్‌లు లేకపోవడం వల్ల రైతులు ప్రభుత్వ పథకాలకు దూరమవడం, బ్యాంకు రుణాల కోసం ఇబ్బందులు పడటం వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులను స్వీకరించి, వాటిని క్రమపద్ధతిలో ప్రాసెస్ చేయాల్సిన తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌దే బాధ్యత. అయితే మీసేవ ఆపరేటర్లను నేరుగా కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు అందజేయడానికి ఆమె అనుమతించారు. అంతేకాకుండా, ఆమె స్వయంగా ఆ ఫైళ్లను కంప్యూటర్ ఆపరేటర్‌కు అప్పగించడం అధికార నిబంధనలకు విరుద్ధంగా ఉందని అధికారులు స్పష్టం చేశారు. 'మీసేవ ప్రధాన ఉద్దేశం ప్రజలకు వారి ఇంటి వద్దకే సేవలను అందించడం, వారు కార్యాలయాలకు రావాల్సిన అవసరం లేదు. దరఖాస్తులను అధికారిక మీసేవ పోర్టల్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలి. మీసేవ ఆపరేటర్లు దరఖాస్తులను నేరుగా కార్యాలయానికి అందజేయాలని ఎటువంటి నిర్దిష్ట సూచనలు లేవు అని ఏఓ, మీసేవ, కలెక్టరేట్, శ్రీకాకుళం వివరించారు. ఈ చర్యలు పారదర్శకతను దెబ్బతీసి, మధ్యవర్తుల జోక్యానికి, అవినీతికి ఆస్కారం కల్పిస్తున్నాయని విమర్శకులు ఆరోపిస్తున్నారు.



# 15న గ్రాండ్‌గా కిమ్స్ ప్రారంభం



*** అత్యాధునిక సౌకర్యాలతో ముందుకువస్తున్నాం * పునరుద్ధరణ పనులు పూర్తి చేశాం * ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ గూడేన సోమేశ్వరరావు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ రవి సంతోష్**




**శ్రీకాకుళం, జూన్12 (వార్త):** కిమ్స్ ఆసుపత్రి ఆధునీకరణ పనులు పూర్తయ్యాయి. అన్ని సదుపాయాలతో ఈ నెల 15న పున: ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఆసుపత్రి వైద్య నిర్వాహకులు గురువారం ఆసుపత్రి ప్రాంగణంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ గూడేన సోమేశ్వరరావు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ రవి సంతోష్, జనరల్ మేనేజర్ ఆపరేషన్స్, క్వాలిటీ వేదావతి చిలకమరిశెట్టి పలు వివరాలను అందజేశారు. వైద్య రంగంలో అత్యాధునిక సౌకర్యాలతో మళ్లీ ప్రజల ముందుకు వస్తున్నామని వారు తెలిపారు. 300 పడకల సామర్థ్యం, ఐసీయూ యూనిట్లు, క్యాథ్ ల్యాబ్, ల్యాబొరేటరీ, అన్ని సూపర్ స్పెషాలిటీ విభాగాలతో కూడిన ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు. ఈ నెల 15న కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆసుపత్రిని ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కిమ్స్ ఆసుపత్రి ఆధునీకరణతో శ్రీకాకుళం జిల్లా ప్రజలకు విశాఖపట్నం వెళ్లాల్సిన అవసరం లేకుండా, తక్షణ వైద్య సేవలు స్థానికంగానే లభిస్తాయని స్పష్టం చేశారు.

## ప్రధానమంత్రి బాల పురస్కార్ దరఖాస్తుల గడువు పెంపు

**-జూలై 31 వరకూ అవకాశం -ఐసిడిఎస్ పీడీ బి.శాంతిశ్రీ**

**శ్రీకాకుళం, జూన్ 12(వార్త):** ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్-2025 కి సంబంధించి దరఖాస్తుల గడువును జూలై 31 వరకు పొడిగించారు. ఈ మేరకు జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ తాజా ఉత్తర్వులు జారీ చేసింది. సాంస్కృతికం, సమాజ సేవ, విజ్ఞానం, సాంకేతికం, పర్యావరణం వంటి రంగాలలో అసాధారణ ప్రతిభ కనబర్చిన 5 నుండి 18 సంవత్సరాల లోపు బాలలు ఈ అవార్డుకు అర్హులు. బాలలు స్వయంగా కానీ లేదా వారు చెందిన సంస్థల ద్వారా కానీ దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసేందుకు అవసరమైన వ్యక్తిగత వివరాలు, ప్రతిభకు సంబంధించిన ధ్రువపత్రాలు, సర్టిఫికెట్లు, పత్రికల్లో ప్రచురితమైన వార్తల క్లిప్పింగ్స్ వంటి ఆధారాలతో పాటు https://awards.gov.in/Registration/SignUp పోర్టల్ ద్వారా జూలై 31 లోపు నమోదు చేసుకోవాల్సిందిగా జిల్లా మహిళా శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి బి.శాంతిశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. అవార్డు కోసం అర్హులైన బాలలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# విద్యార్థులు, యువత భవిష్యత్‌పై ప్రభుత్వ నిర్లక్ష్యం



**కొత్తూరు, జూన్ 12(వార్త):** విద్యార్థులు, నిరుద్యోగులపై కూటమి ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు. "సంవత్సరం గడిచిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను గందరగోళంలోకి నెట్టేశారన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలేమీ కల్పించకుండా, కనీసం నిరుద్యోగ భృతిని కూడా నిలిపివేసి యువతను నిస్సహాయ స్థితిలోకి నెట్టారన్నారు. ఈ విధంగా కూటమి ప్రభుత్వం విద్యార్థులు, యువతను తీవ్రంగా మోసం చేసింది," అని ఆవేదన వ్యక్తం చేశారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులను సక్రమంగా నిర్వహించకపోవడంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన సకాలంలో ఫీజుల చెల్లింపు విధానాన్ని కూటమి ప్రభుత్వం పక్కన పెట్టిందని, దీంతో కళాశాలలు ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయన్నారు. పిల్లల ఫీజు చెల్లించలేక మహిళలు మెడలో మాంగల్యం సహితం అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. వసతి దీవెన బకాయిలు కూడా విద్యార్థులకు చెల్లించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. చదువులు పూర్తి చేసి బయటకు వచ్చిన విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లిస్తే కానీ.. పలు కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. వేలాది మంది విద్యార్థుల ఉన్నత విద్యకు ఆటంకం కలిగిస్తుందన్నారు. నిరుద్యోగ భృతి నిలిపివేసి యువతకు నిరాశ మిగిల్చారన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైన కూటమి ప్రభుత్వం, కనీసం నిరుద్యోగ భృతిని కూడా నిలిపివేయడంపై యువతలో తీవ్ర నిరాశ వ్యక్తమవుతోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి, యువతను నిస్సహాయ స్థితిలోకి నెట్టేశారని మండిపడ్డారు. లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుంటే, ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని అన్నారు. విద్యార్థులు, యువత భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కూటమి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూన్ 13వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట భారీ నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, విద్యార్థి, యువజన విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరుగుతుందని ఆమె తెలిపారు. రేపు శ్రీకాకుళం జిల్లాలోనూ యువజన, విద్యార్థి విభాగాల సమన్వయంతో ఈ కార్యాచరణను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువతకు జరుగుతున్న అన్యాయంపై తమ నిరసనను బలంగా వినిపించడానికి వైఎస్సార్‌సీపీ పిలుపునిచ్చిన ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

**-మెగా ఉద్యోగ మేళా అనుహ్య స్పందన**

**పలాస, జూన్ 12(వార్త):** నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని పలాస నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి అన్నారు. గురువారం పలాస-కాశీబుగ్గలోని సూర్య తేజ జూనియర్ కళాశాల ఆవరణంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ మెగా జాబ్ మేళాకి 15 ప్రైవేటు సంస్థల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. 763 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా 263 మంది వివిధ కంపెనీలకు ఎంపికయ్యారు. ఈ మేళాకు ముఖ్య అతిథిగా విచ్చేసిన టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్నచౌదరి మాట్లాడుతూ జాబ్‌మేళాకి హాజరైన ప్రతి నిరుద్యోగ యువత ఈ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ పద్మాజీ కామేశ్వరరావు మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధి సంస్థ అందిస్తున్న కార్యక్రమాలను మరియు యువతలో ఉండాల్సిన నైపుణ్యాల యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ ఈ



జాబ్ మేళాకి హాజరైనటువంటి ప్రతి ఒక్క నిరుద్యోగ యువత ఈరోజు ఉద్యోగ అవకాశాన్ని పొందాలని కోరారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ మాట్లాడుతూ ఏ రంగంలో ఉద్యోగ అవకాశం వచ్చినా చేరి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి టౌన్ ప్రెసిడెంట్ బి నాగరాజ, టిడిపి జిల్లా కార్యదర్శి జి కృష్ణారావు, ఇతర ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది, మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలి




**పలాస, జూన్ 12(వార్త):** ఒక్కరికి ఆధార్ కార్డు తప్పనిసరి ఉండాలని పలాస జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి అన్నారు. గురువారం కాశీబుగ్గలో గల బాలసదన్ లో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా జడ్జి యు మాధురి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు తప్పనిసరి అని ఆధార్ కార్డు లేని వారందరికీ ఆధార్ కార్డు చేసే కార్యక్రమం జాతీయ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జడ్జ్ యు మాధురి మాట్లాడుతూ బాలలందరూ బడిలో ఉండాలి బాలలా స్థానం వీధుల్లోను, పనుల్లోనూ కాదని అందుకనే ఈరోజు బాలల వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఎక్కడైనా బాలలు కనిపిస్తే ఐదు సంవత్సరాలు లోపు వరకు స్థానిక అంగన్వాడి కేంద్రాల్లోనూ, ఐదు సంవత్సరాలు దాటిన పిల్లలను పాఠశాలలో చేర్పించాలని జడ్జి సూచించారు. ఈ కార్యక్రమంలో పలాస తాసిల్దార్ టి కళ్యాణ్ చక్రవర్తి, ఎంఈఓ శ్రీనివాస్, బార్ ఉపాధ్యక్షుడు బి కే ఆర్ పట్నాయక్, జాయింట్ సెక్రెటరీ జి ఎం ఎస్ అనిల్ రాజు, ట్రెజరర్ వి రవికుమార్, లోకేష్, పారా లీగల్ వాలంటరీ సునీల్ కుమార్ బాలసదను ఇంచార్జ్ సునంద దేవి తదితరులు పాల్గొన్నారు.

# జలసిరి పనులు వేగవంతం చేయాలి

**పలాస, జూన్ 12(వార్త):** జలసిరి పనులు వేగవంతం చేయాలని, కొత్త పైప్ లైన్ కోసం సర్వే త్వరగా పూర్తి చేయాలని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు ఆదేశించారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం మున్సిపల్ ఇంజనీర్లు, ఎమినిటీ కార్యదర్శులు, మున్సిపల్ వాటర్ సప్లై సిబ్బందితో కమిషనర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఈ పురపాలక సంఘానికి 8 ఎం ఎల్ డి త్రాగునీరు, ఉద్దానం పైపులైన్ ద్వారా వస్తున్నందున సదరు నీటిని పలాస, కాశీబుగ్గ జంట పట్టణంలలోని అన్ని వీధులకు, ప్రతి ఇంటికి అందించే ఏర్పాటు చేయుటకు గాను ప్రతి వీధిని, ప్రతి ఇంటిని సర్వే చేయవలసిందిగా ఇంజనీర్లను ఆదేశించారు. ఈ సర్వేలో పలాస - కాశీబుగ్గ జంట పట్టణాలలో మొత్తం కొత్తగా ఎంత మేర పైప్ లైన్లు వేయవలసి ఉన్నది, కొత్తగా ఎన్ని ఇంటింటికీ కొళాయి కనెక్షన్లు అవసరం ఉన్న విషయమై చేస్తున్న సర్వే ను వేగవంతం చేసి రిపోర్టును ఈ కార్యాలయంలో అందించ వలసిందిగా ఆదేశించారు. కొత్తగా వేయవలసిన పైపులైన్లు ప్రతి సచివాలయం పరిధిలో విడివిడిగా ఏ సచివాలయమునకు ఆ సచివాలయం వారీగా ఎంత మేర కొత్త పైపులైన్లు వేయవలసి ఉన్నదీ తెలపాల్సిందిగా కోరారు. కొత్తగా వేయవలసిన పైపులైన్ల విషయమై శాసనసభ్యురాలు గౌతు శిరీష, సూపరింటెండింగ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్, విశాఖపట్నం వారు కూడా ఆరా తీసినట్లు కమిషనర్ తెలియజేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇంజనీర్లు కిరణ్ కుమార్, మహేష్, అలేఖ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.






## పోటీ పరీక్షల మెటీరియల్ పంపిణీ

**నరసన్నపేట, జూన్ 12(వార్త):** ప్రభుత్వ జూనియర్ కళాశాల, నరసన్నపేటలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సైన్స్ విద్యార్థులకు పోటీ పరీక్షల మెటీరియల్ అందించామని ప్రిన్సిపాల్ మరపట్ల పవన్ తెలిపారు. అకాడమీ పాఠ్య పుస్తకాలతో పాటు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైన జేఈఈ, నీట్, ఏపీఈఏపీ సెట్‌లకు సంబంధించిన ఆబ్జెక్టివ్ టైప్ క్వశ్చన్ బ్యాంక్ పుస్తకాలను ప్రభుత్వం ఉచి తంగా సరఫరా చేసిందన్నారు. బయాలజీ, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, గణితశాస్త్రం సబ్జెక్టులకు సంబంధించిన ఆబ్జెక్టివ్ ప్రశ్నలు, ప్రీవియస్ ప్రశ్నలు సమాధానాలతో కూడిన మెటీరియల్‌ను విద్యార్థులందరూ ఉపయోగించుకోవాల న్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు జే.వదనగిరి, శివరాంప్రసాద్, వేణుగోపాలరావు, డాక్టర్ మల్లేశు, లక్ష్మీనారాయణ, సురేష్, మొదలవలస ఈశ్వరరావు, రాంప్రసాద్ పాల్గొన్నారు.

## అరసవల్లి ఈవోగా ప్రసాద్



**శ్రీకాకుళం, జూన్ 12(వార్త):** ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణ స్వామి ఆలయ ఈవోగా కేఎన్‌వీడీ ప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర్ శర్మ ఘనంగా స్వాగతం పలికారు ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. స్వామి వారి ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కనకరాజు, అట్టాడ శ్రీనివాస్, శోభాణాచార్యులు, చక్రవర్తి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలు పాఠశాలలో చేరాలి



**ఎల్ఎన్ పేట, జూన్ 12(వార్త):** లక్ష్మీనర్సుపేటలో గల మోడల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక (నిర్మూలన) దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు 18 సంవత్సరాలు వరకు పిల్లలు పాఠశాల లో చేరాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బి.రమా దేవిబీ లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్‌బీదివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడుబీ సక్షం జిల్లా కన్వీనర్‌బీగురు దేవా ఛారిటీ బుల్ ట్రస్ట్ ప్రతినిధిబీ బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శిబీసీఫ్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌బీ సామాజిక వేత్త లయన్.డా.ఎం.కె.మిశ్రోబీ ఉపాధ్యాయులు టి.ఉపేంద్రబీ అంగన్వాడీ టీచర్లు ఆరుద్రబీవిజయ లక్ష్మి మరియు విద్యార్థి - విద్యార్థినీలు పాల్గొన్నారు.

## రత్తకన్న లో మౌలిక వసతులు కల్పించాలి



**ఇచ్ఛాపురం, జూన్ 12(వార్త):** మున్సిపాలిటీ పరిధి రత్తకన్న 20 వార్డు దేవాంగవీధిలో రోడ్లు, కాలువలు నిర్మించాలని స్థానికులు కోరారు. ఈ మేరకు కమిషనర్ రమేష్‌కి వినతిపత్రం అందజేశారు. విద్యుత్ స్తంభాలు వేయాలని, వినాయక మందిరం నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరారు. వీధి లైట్లు లేకపోవడంతో పాములతో, పందుల తో ఇబ్బందులు పడుతున్నామని అన్నారు.

## మద్యం షాపు తరలించాలని మహిళల ఆందోళన

**ఇచ్ఛాపురం, జూన్ 12 (వార్త):** ఈదుపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు కూతవేటు దూరంలో ఏర్పాటు చేసిన కంటైనర్‌లో మద్యం షాప్‌ను తక్షణం తరలించాలని విద్యార్థుల తల్లులు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. కంటైనర్ మద్యం షాపు వద్దకు వెళ్లి అక్కడ ఆందోళన కార్యక్రమం చేపట్టారు. షాపు ఏర్పాటును నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ ఇప్పటికే ఆకతాయిలు పలుమార్లు స్కూల్‌లో తాళాలు పగలగొట్టడం, కంప్యూటర్లు తగలబెట్టడం, మద్యం బాటిళ్లతో స్కూల్ ఆవరణలో న్యూసెన్స్ చేస్తున్నారన్నారు. ఇక్కడే మద్యం షాప్ తెరిస్తే ఆకతాయిలు మరింత రెచ్చిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను దృష్టిలో ఉంచుకుని బాలికలకు భద్రత కల్పించాలని కోరుతున్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే మద్యం షాప్ ను ఇక్కడ నుంచి తరలించాలని కోరారు. ఇప్పటికే సర్పంచ్ నర్తు వరప్రసాద్ ఇచ్ఛాపురం ఎక్సైజ్ సీఐకి ఫిర్యాదు చేసినా ఆయన పట్టించుకోకపోవడం దారుణమని మహిళలు ఆరోపించారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై రామ్మోహన్ నాయుడు దిగ్భ్రాంతి

**శ్రీకాకుళం, జూన్ 12(వార్త):** అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంపై కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఈ విషాద ఘటన గురించి తెలుసుకొని షాక్‌కు లోనయ్యానని, బాధితుల పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తన ట్విట్టర్ ఖాతా ద్వారా మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. "అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంపై షాక్‌కి గురయ్యాను, తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాను. పరిస్థితిని వ్యక్తిగతంగా సమీక్షిస్తున్నాను. విమానయాన శాఖతో పాటు అత్యవసర సేవా విభాగాలను అప్రమత్తం చేయాలని ఆదేశించాను. సహాయక చర్యలు వేగంగా చేపట్టేందుకు సమన్వయంతో పని చేయాలని తెలిపాను" అని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రమాద ఘటనకు స్పందనగా రక్షణ బృందాలు ఘటన స్థలానికి చేరాయని తెలిపారు. వైద్య సహాయం, రిలీఫ్ చర్యల కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. "బాధితులు, వారి కుటుంబాల కోసం నా ప్రార్థనలు. ఈ క్లిష్ట సమయంలో వారికి మేమంతా అండగా ఉన్నాం" అని ట్వీట్‌లో తెలిపారు.



## కేసుపురం బట్టి మరమ్మత్తులకు భూమి పూజ

**ఇచ్ఛాపురం, జూన్ 12(వార్త):** మండలం కేసుపురం నీటి సంఘం అధ్యక్షులు దక్కత కామేశ్వరరావు,మాజీ ఎం పి పి దక్కతడిల్లీరావు బాహుదా పెద్ద బట్టి కి మర మత్తు పనికి భూమి పూజ చేశారు. ఎంఎల్ఏ , ప్రభుత్వ విప్ అశోక్ కు నీటి సంఘం అధ్యక్షులు కోరిన వెంటనే నిధులు మంజూరు అయ్యావి. వివిధ పనులు మరమత్తుకై నిధులు 4.00 లక్షలు మంజూరు అయ్యావి.నీటి సంఘం ఉప అధ్యక్షులు పిట్ట పురుషోత్తం,కమిటి సభ్యులు నీలాపుహరికృష్ణ, బుడత తిరుపతి, పిట్ట వాసుదేవ్,, కేశుపురం, సన్యాసి పుట్టుగ, నీలాపు పుట్టుగ గ్రామాలు పెద్దలు సూరు కామరాజు, గుజ్జు బిమరాజు, కె.నరేంద్ర రెడ్డి,మాసుపత్రి నీలాద్రి, మాసుపత్రిశంకర్, నీలాపు చంద్రమణి రెడ్డి,రైతులు, ప్రజలు అందరు కలిసిబట్టి పనికి భూమి పూజ చేశారు.

## స్కూల్ కిట్లు పంపిణీ



**ఇచ్ఛాపురం, జూన్ 12(వార్త):** మున్సిపాలిటీ పరిధిలో గల గర్ల్స్ హైస్కూల్లో స్కూల్స్ పునః ప్రారంభంలో భాగంగా విద్యార్థులకు పుస్తకాలు, కిట్లు పంపిణీ కార్యక్రమం జనసేన నాయకులు దాసరి రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ ఎం శ్రీనివాస్ అధ్యక్షత న జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈరోజు బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా 15 వేల రూపాయలు అందిచే కార్యక్రమం కూటమి ప్రభుత్వం ప్రారభించడం శుభవార్త అని, అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఈరోజు నుంచి అమలు చేయడం ద్వారా పాఠశాలలో విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించే కార్యక్రమం చేపట్టడం మరియు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర పేరుతో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు బ్యాగు, రెండు జతల యూనిఫామ్, షూ అందించడం ద్వారా చరిత్ర లో గొప్ప వ్యక్తుల్ని మరిచిపోకుండా వారికి గౌరవాన్ని ఇవ్వడమే కాకుండా విద్యార్థులు కూడా వారిని స్ఫూర్తిగా తీసుకొని మంచిగా విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం లో భాగంగా చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని ఇలాంటి గొప్ప కార్యక్రమాలను చేపడుతున్న ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్య మంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ కి, రాష్ట్ర విద్యా శాఖ మరియు ఐటీ మంత్రి వర్యులు నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

**పలాస, జూన్ 12 (వార్త) :** వర్షాకాలంలో విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ అన్నారు. గురువారం ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గ్రీన్ ఆర్మీ ఆధ్వర్యంలో పలాస మండలం రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు శివాలయం ఆవరణలో కాము, జామ, మారేడు వంటి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా మహమ్మారికి అనేక మంది మృత్యువాత పడడంతో ప్రపంచవ్యాప్తంగా అనాధలు పెరిగారని, వీరంతా బాల కార్మికులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాల కార్మికులను గుర్తించి వారికి సరైన వసతులు కల్పించడంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మౌనిక మాట్లాడుతూ వర్షాలు పడే సమయంలో మొక్కలు నాటి, వాటిని సంరక్షించే దిశగా చర్యలు తీసుకోవాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఆదెమ్మ, పిహెచ్ఎన్ సత్యవతి, సూపర్వైజర్లు రిషికేశ్వరరావు, ఈశ్వరమ్మ , మేరీ బాయ్, రాజేశ్వరి, త్రివేణి భరద్వాజ్, నిహారిక, లీలావతి రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఏడాదైనా ఎన్నికల హామీలు నెరవేర్చలేదేమీ?

**శ్రీకాకుళం, జూన్ 12(వార్త):** టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినప్పటికీ, జిల్లాలో ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క వాగ్దానం కూడా ఎందుకు అమలు చేయలేదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, కార్యదర్శి వర్గ సభ్యులు బి.కృష్ణమూర్తి,పి.తేజేశ్వరరావు ప్రశ్నించారు. సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి పాలన ఏడాదిలో ఏ మాత్రము సంతృప్తికరముగా లేదని,జనంకు అప్పులు తప్ప ఆదాయం లేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తామని, జీడి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, జీడి బోర్డు ఏర్పాటు చేస్తామని, వంశధార నిర్వాసితులకు స్పెషల్ ప్యాకేజీ ఇస్తామని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి చివరి భూముల వరకు నీరు అందిస్తామని, జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని చేసిన వాగ్దానాలు ఒక్కటి కూడా ఎందుకు అమలు చేయలేకపోయారో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు.అచ్చెన్నాయుడు గారు ప్రజలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు ఎప్పటిలోగా అమలు చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలని వారు కోరారు. జిల్లాలో ఐటిడిఎ లేకపోవడం వలన గిరిజనులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, గిరిజనుల భూములను గిరిజనేతరులు తప్పుడు పత్రాలు సృష్టించి ఆక్రమించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,జీడికి గిట్టుబాటు ధర లేకపోవడంతో జీడి రైతులు తీవ్రంగా దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, వంశధార రిజర్వాయర్ పూర్తిచేసి చివరి భూముల వరకు రెండు పంటలకు నీరు ఇవ్వాలని, నేరడి వద్ద బ్యారేజీ నిర్మించాలని డిమాండ్ చేశారు.జిల్లా సస్యశ్యామలం కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు స్పెషల్ ప్యాకేజీ ఇవ్వాలని, రిమ్స్ ఆసుపత్రిని సూపర్




స్పెషాలిటీ ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు, జిల్లాలో అక్రమ మైనింగ్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్గో ఎయిర్పోర్ట్ పేరుతో భూ దోపిడి ఆపాలని,సముద్రతీర ప్రాంతాన్ని కార్పొరేట్లకు కట్టపెట్టొద్దని వారు డిమాండ్ చేశారు.కోడిరామ్మూర్తి స్టేడియం నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజలు మద్దతుతో ఉద్యమాలు చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## యోగాతో మానసిక ఒత్తిడి దూరం

**శ్రీకాకుళం, జూన్ 12(వార్త):** ప్రతీ రోజు యోగాసనాలు చేయడం వలన మానసిక ఒత్తిడి దూరమవుతుందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జి. సూర్య ప్రకాష్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద యోగాసనాలు చేయవచ్చన్నారు. గురువారం 80 అడుగుల రహదారిలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా పట్ల అందరూ అవగాహన పెంచుకొని యోగాసనాలు వేయడం వలన ఆరోగ్యం మెరుగుపరచుకోవచ్చని చెప్పారు. యోగాసనాలు చేయడం వలన ఆరోగ్యంగా ఉంటామన్నారు. యోగాసనాలు వేయడం వలన వ్యాదులు దూరమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో యోగా



శిక్షకులు పాండ్రంకి మురలీకృష్ణ, తంగి స్వాతి, ఆయుష్ శాఖ నుండి చంద్రశేఖర్, పౌర సరఫరాల కార్యాలయం నుండి డిటిలు, సిబ్బంది, డీలర్లు, నగర ప్రజలు పాల్గొన్నారు.

## బాలలను పనిలో చేర్చుకుంటే చట్టపరమైన చర్యలు




**శ్రీకాకుళం, జూన్ 12(వార్త):** బాలలను కార్మికులుగా పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని బాలల సంరక్షణ అధికారి కె. వి. రమణ వెల్లడించారు. స్థానిక నెహ్రూ యువజన కార్యాలయం వద్ద జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ , బ్రెడ్స్ సంస్థ, జిల్లా కార్మిక శాఖ , ఏ హెచ్ టి యు, ఐ సి పి ఎస్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం నుండి డే నైట్ జంక్షన్ వరకు బాల కార్మికుల నియంత్రణపై అవగాహన ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా యాక్సిస్టు జస్టిస్ ప్రోగ్రాం మేనేజర్ మజ్జి. సింహాచలం మాట్లాడుతూ బాలలను కార్మికులుగా పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని, అలాగే ఎక్కడైనా అటువంటి పిల్లల్ని గుర్తించినట్లయితే 10 9 8 లేదా 112 కు కాల్ చేసి తెలియజేయవలసిందిగా కోరారు. జిల్లా యాక్సిస్టు జస్టిస్ ప్రోగ్రాం మేనేజర్ మజ్జి. సింహాచలం మాట్లాడుతూ మన దేశాన్ని బాల కార్మిక రహిత దేశంగా తీర్చిదిద్దాలని జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వ్యవస్థాపకులు భువన్ రిబ్బు ముఖ్య ఉద్దేశమని జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అనుబంధ సంస్థ బ్రెడ్స్ జిల్లాని బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని వివిధ ప్రభుత్వ ప్రభుత్వ ఇతర సంస్థలు సమన్వయంతో పనిచేయడం జరుగుతుందన్నారు. కార్మిక శాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 18 సంవత్సరాలలో పిల్లలను పనిలో చేర్చుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో %హూఏుఖ% కానిస్టేబుల్ బగాది రాములమ్మ, ఐసిపిఎస్ నుండి గీత, శ్రీనివాసు, మీనాక్షి, %జదీ% ,మాధవి, శంకర్, నెహ్రూ యువ కేంద్రం వెంకట ఉజ్వల్ మరియు బెడ్ సంస్థ వివిధ ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఎఫ్‌సీఐ-రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**శ్రీకాకుళం, జూన్ 12 (వార్త):** భారత ప్రభుత్వానికి అనుబంధంగా పనిచేస్తున్న ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా శ్రీకాకుళం శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా బ్లడ్ సెంటర్ సంయుక్తంగా గురువారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 26 మంది యువతీ యువ కులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సంద ర్భంగా ఎఫ్‌సీఐ డివిజనల్ మేనేజర్ చొక్కాకుల సునీల కుమార్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (క్వాలిటీ కంట్రో ల్) సందీప్ సర్కార్, మేనేజర్ జి. శ్రీహరి మాట్లాడు తూ "భారత ప్రభుత్వ సూచనల మేరకు మా సంస్థలో చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం మాకు గర్వ కారణం. రోగులకు రక్తం అందడం ద్వారా అనేక



ప్రాణాలు కాపాడవచ్చు" అని తెలిపారు.రెడ్ క్రాస్ ప్రతినిధులు కే. సత్యనారాయణ, జి.రమణ, పి.చైతన్యకుమార్లు రక్తదాతలకు గోల్డ్ ప్లేటెడ్ మెడల్స్ మరియు ధృవీకరణ పత్రాలను అందించి అభినం దించారు. రక్తదాన శిబిరాల ఏర్పాటు కోసం ఆసక్తిగల వారు 9440490525లో సంప్రదించాలని కోరారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## మోడల్ స్కూల్ లో ఖాళీ సీట్ల భర్తీకి చర్యలు

**ఇచ్ఛాపురం, జూన్ 12(వార్త):** పురుషోత్తపురం ఏపి మోడల్ స్కూల్‌లో మిగిలిన ఖాళీ సీట్ల భర్తీకి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రిన్సిపాల్ వైకుంఠరావు తెలిపారు. ఇంటర్‌లో ప్రవేశం కోసం అర్హత పొందిన వారు ఈనెల 16లోగా చేరాలని కోరారు. ఆరో తరగతిలో మెరిట్ లిస్ట్‌లో పేరు ఉన్నవారు 16 లోగా చేరకపోతే తరువాతి మార్కుల ఆధారంగా సీట్లు కేటాయి స్తామని చెప్పారు. ఏడు, ఎనిమిది తరగతుల్లో ఒక్కొక్కటి, 9 తరగతి లో రెండు సీట్లు ఖాళీ గా ఉన్నాయని, ఈ నెల 24న పరీక్ష నిర్వహిస్తామని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ఇచ్ఛాపురం, జూన్ 12(వార్త):** ఇచ్ఛాపురం ఐసిడిఎస్ ప్రోజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న కార్యకర్త, సహాయకులు పోస్టుల భర్తీ కి దరఖాస్తులు కోరుతున్నట్లు సూపర్ వైజర్లు సుజాత, నీలవేణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇచ్ఛాపురం కార్జీ వీధి, ఒంటూరు, కే. శాసనం,బైరెడ్ల పుట్టుగ, రాజపురం, పురుషోత్తపురం, జగతి, తేలుకుంచిలలో సహాయకులు పోస్టులు, పి.లక్ష్మీపురం, కమలాయి పుట్టుగ,పురుషోత్తపురంలో కార్యకర్తలు పోస్టులు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. పూర్తి వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

**పలాస, జూన్ 12(వార్త):** ప్రజాపక్ష ప్రభుత్వం కూటమి ప్ర భుత్వమని, ప్రజాపక్ష నేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పీరుకట్ల విఠల్ అన్నారు. పలాస టీడీపీ కార్యా లయంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసు కున్న సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు. ముఖ్య అతి థిగా పాల్గొన్న వెంకన్న చౌదరి మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సుకోరి, బడుగు వర్గాలకు అండగా నిలుస్తూ, అభి వృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కూటమి ప్రభు త్వం అండగా నిలుస్తుందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఆంధ్రప్రదేశ్లో అధికారం చేపట్టి ఏడాది పూర్తి చేసుకోవటం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం ఎన్ని కల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీలను నెరవేరుస్తూ, అభి వృద్ధి, సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసిందన్నారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు భించడంతోపాటు కేంద్ర సహకే 2/8 ళ్లలో అభివృద్దే లక్ష్యంగా పెట్టుకుండన్న...డిచిన. కలే అభివృద్ధికి నిదర్శనమని, భారీ మెజార్టీతో టీడీపీ, జన సేన, బీజేపీ కూటమి 2024 జూన్ 12న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, లోకేష్ బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సర్కార్ సహకారంతో అభి వృద్ధి, సంక్షేమం పరుగులు తీస్తోందన్నారు. ఈ ఏడాదిలో కూటమి సర్కారు పాలన ఎలా సాగిందో ప్రజలు ప్రత్య క్షంగా చూశారన్నారు. రోడ్లకు మరమ్మతులతో పాటుగా సూప సిక్స్లో భాగంగా వరుసగా పథకాలను అమలు చేస్తోం దన్నారు. పింఛన్ పెంచారని, డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తెలుగు తమ్ముళు పాల్గొన్నారు.



# ఘనంగా తొలి అడుగు సంబరాలు



**నరసన్నపేట, జూన్ 12(వార్త):** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా నరసన్నపేట ప్రజా సదన్‌లో టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన.. కూటమి నాయకులు ఆధ్వర్యంలో కేకు కటింగ్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి -సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**ఇచ్ఛాపురం, జూన్ 12(వార్త):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి, కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా బస్టాండ్ లో ఘనంగా వేడుకలు జరిగాయి. ఇచ్ఛాపురం పట్టణ మరియు గ్రామాల నుంచి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.అనంతరం టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీ రామారావు విగ్రహానికి, కేంద్ర మాజీ మంత్రివర్యులు కింజరాపు.ఎర్రం నాయుడు విగ్రహానికి పూలమాలలు వేశారు. తదుపరి అట్టహాసంగా ఇచ్ఛాపురం బస్టాండ్ జంక్షన్ నుంచి దాసన్నపేట, రథం వీధి, హాస్పిటల్ రోడ్డు మీదగా ఆటపాటలతో సందడిగా ర్యాలీ చేశారు. టిడిపి బిజెపి జనసేన ఎన్నికల గుర్తుతో కూడిన కేకును కట్ చేసి విజయోత్సవాలు జరుపుకున్నారు. బస్టాండ్ జంక్షన్ మొత్తం టపాసులు మోతతో



హోరెత్తిపోయింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కాళ్ళ ధర్మరావు, మాజీ ఎంపిపి దక్కత ఢిల్లీ రావు, ఆసి లీలా రాణి, జై దేవ్, వెంకట లక్ష్మి, సుభాష్ రౌలో, విస్సు, కోటి, ధర్మరాజు, వైకుంఠ రావు,లోపింటి పద్మ నాభం, ప్రకాష్ నాయక్, కామేశ్వరరావు, జన్నెల సంతోష్,సాలీనా ఢిల్లీ, వెంకట రావు,దొర, సంతోష్, తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెత్త తీయండి సార్



**సరుబుజ్జిలి, జూన్ 12(వార్త):**

సరుబుజ్జిలిలో ఎక్కడ చూసిన డంపింగ్ యార్డ్స్ దర్శనమిస్తాయి. అపరిశుభ్ర పరిసరాలకు అవార్డులు ఇస్తే మొదటి బహుమతి సరుబుజ్జిలి గ్రామ పంచాయతీకి దక్కాల్సిందే. స్థానికులు గ్రామ సర్పంచ్‌కి, పంచాయతీ సెక్రటరీకి పలుమార్లు ప్రశ్నించిన ఫలితం శూన్యం. నిధులు వంశధార నదిలో కలుస్తున్నాయో నాయుకుల, అధికారుల జోబీలో వెలుగుతున్నాయో తెలియదు. నందికొండ కూడలి నుంచి ఎటు చూసిన అర కిలోమీటర్ మేర చెత్తకుప్పలే తారసిల్లుతాయి. వర్షకాలం ప్రారంభం కావడంతో సరుబుజ్జిలిలో రోగాల బారినపడి మంచాలపై ఉన్నవారి సంఖ్య క్రమేపీ పెరుగుతుంది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం సరుబుజ్జిలి పై శ్రద్ధ చూపాలని లేదంటే భవిష్యత్‌లో తీవ్ర ప్రభావాలను ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందని స్థానికులు వాపోతున్నారు.

## జగన్‌ని అణిచివేయడం అసాధ్యం

**ఎల్ఎన్ పేట /హిరమండలం, జూన్ 12(వార్త):** మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని అణిచివేయడం కుదరనిపని అని, అతన్ని అణిచివేయాలని చూస్తే ఒక బంతిలా తిరిగి అధికారంలోకి వస్తారని వైకాపా జిల్లా అధికార ప్రతినిధి శిమ్మ సాంబశివరావు అన్నారు. పాతపట్నం నియోజకవర్గం, ఎల్ ఎన్ పేట మండలంలో స్థానిక విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈరోజు జగన్మోహన్ రెడ్డి సమస్యలపై ప్రజల్లోకి వెళితే కూటమి నాయకులు, కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడి దాడి చేయడం చూస్తుంటే ఆయన్ను పథకం ప్రకారం అంతం అందించాలని కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో



మహిళల మీద అత్యాచారాలు, రోజుకొరకి వెలుగు చూస్తుంటే దాన్ని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఒక ప్రతిపక్ష నాయకుడిపై ఇలాంటి దాడులు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తున్నది ఒక్క వైసీపీ మాత్రమేనని, అలాంటి నాయకుడిపై దాడులు చేయడం అత్యంత హేయమన్నారు. ఈ కార్యక్రమంలో పలు వురు వైకాపా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## డీజీపీ దృష్టికి బ్లాక్ మెయిల్ బాగోతం

**-అభివృద్ధి పనులకు అడ్డంకులు**

**-ఆధారాలతో వివరించిన పలాస ఎమ్మెల్యే శిరీష**

**-సానుకూలంగా స్పందించిన డీజీపీ**

**పలాస, జూన్ 12 (వార్త) :** పలాస నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆసరాగా చేసుకుని కొంతమంది లబ్ధి పొందేందుకు కుట్రలు చేస్తున్నారని, పలు శాఖల అధికారులను బెదిరిస్తూ ఆర్థిక ప్రయోజనం పొందాలని కుయుక్తులు పన్నుతున్నారని డీజీపీ హరీష్ గుప్తా దృష్టికి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తీసుకెళ్లారు. అమరావతిలోని డీజీపీ కార్యాలయంలో గురువారం కలసి



పలు ఆధారాలను ఆయనకు సమర్పించారు. బ్లాక్ మెయిల్లకు లొంగని వారిపై పలు శాఖల అధికారులకు తప్పుడు సమాచారం ఇవ్వడం.. కక్ష పూరితంగా వ్యవహరిస్తున్న వారి జాబితాను ఇప్పటివరకు వారు చేసిన అక్రమాల వివరాలను అందజేశారు. సానుకూలంగా స్పందించిన డీజీపీ తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546